# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# దావీదు గొఱ్ఱల కాపరి



**వ్రాసిన వారు**: Edward Hughes

**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.

**వివరించిన వారు**: Lazarus

**దత్తత చేసుకున్న వారు**: Ruth Klassen

**కథ** 19 **నుండ** 60

**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*

**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**

**తెలుగు** Telugu

చాలాకాలం క్రితం ఇశ్రాయేలు దేశమును సౌలు పరిపాలించే దినములలో దావీదు అనే బాలుడు తన తండ్రి మందలను మేపడంలో తన ఏడుగురు సహోదరులకు సహాయపడేవాడు. దావీదు చిన్నవాడైనప్పటికి అతడు ఎంతో బలశాలి మరియు ధైర్యశాలి . దావీదు దేవుని ప్రేమించి ఆయనయందు నమ్మికయుంచాడు. దావీదు బేత్లేహేములో జీవించాడు.



1

ఒకసారి సింహము తన మందలోఉన్న గొఱ్ఱెను తినుటకు ప్రయత్నించగా దావీదు ఆ సింహముతో పోరాడి గొఱ్ఱెపిల్లను దానినోటనుండి విడిపించి దానిగడ్డమును పట్టుకొని చంపివేశాడు. తనకు సహాయం చేసినది దేవుడేనని దావీదుకు తెలుసు.



2

సౌలు గురించి ప్రవక్తయైన సమూయేలు విచారించుచుండగా దేవుడు- ఎంతకాలము నీవు సౌలుగురించి దుఃఖింతువు? "నేను నిన్ను యెష్షయి వద్దకు పంపుచున్నాను, అతని కుమారులలో ఒకనిని రాజుగా అభిషేకించు" అని సమూయేలుతో చెప్పాడు. ఈ యెష్షయి దావీదుకు తండ్రి.



3

తాను మరియొకరాజును అభిషేకించుటకు వెళ్ళుతున్నాడని సౌలుకు తెలిస్తే అతడు చంపుతాడని తెలిసికూడా సమూయేలు దేవునికి విధేయత చూపించాడు.



4



సమూయేలు వచ్చినపుడు యెష్షయి తన కుమారులందరిని సమూయేలు వద్దకు తెచ్చి అతని ముందు నిలబెట్టాడు. అప్పుడు సమూయేలు యెష్షయితో "వీరిలో ఎవరినికూడా దేవుడు రాజుగా  కోరుకొనలేదు, ఇంకా రావలసినవారెవరైనా ఉన్నారా అని అడిగినప్పుడు దావీదు అను చిన్నవాడు ఉన్నాడు. వాడు గొఱ్ఱెలను మేపుతున్నాడు అని యెష్షయి సమూయేలుతో చెప్పాడు. దావీదును సమూయేలు ముందుకు తెచ్చినప్పుడు దేవుడు సమూయేలుతో- "నేను కోరుకున్నవాడితడే, నీవు లేచి అతనిని రాజుగా అభిషేకించమని చెప్పాడు."

5

దేవుని ఆత్మ సౌలును విడిచిపెట్టగా దురాత్మవచ్చి సౌలును భయపెట్టింది. సితారాను చమత్కారముగా వాయింపగలిగిన ఒకనిని తెచ్చి ఈ సమస్యను పరిష్కరించాలని సౌలు సేవకులు అనుకున్నారు. ఆ సేవకులలో ఒకనికి సితారాను బాగుగా వాయింపగల ఒక యౌవ్వనుడి గురించి తెలుసు. అతడు ఎవరోకాదు, దావీదు.



6

దావీదు సితారాను వాయించినపుడెల్ల దురాత్మ సౌలును విడిచిపెట్టివెళ్ళేది. దావీదును తనయొద్దనే ఉంచమని సౌలు యెష్షయిని అడిగాడు. సౌలుమీదకు దురాత్మ వచ్చిన ప్రతిసారి దావీదు సితారాను వాయించేవాడు, అది సౌలుకు ఎంతో సహాయకరంగా ఉంది.



7

దావీదు తన యింటికి వెళ్లిన తరువాత ఫిలిష్తీయులు యుద్ధము చేయుటకై ఇశ్రాయేలు దేశముపై దండెత్తి వచ్చారు. దావీదు సహోదరులు సౌలు సైన్యములో ఉన్నారు. యుద్ధములో  తన కుమారుల యోగక్షేమములు తెలుసుకొనుటకు యెష్షయి తన కుమారుడైన దావీదును అతని సహోదరులవద్దకు పంపాడు మరియు వారికి కొన్నిభోజన పదార్థములను దావీదు చేత పంపించాడు.



8

ఫిలిష్తీయులలో గొల్యాతు అను ఒక గొప్ప శూరుని చూచి ఇశ్రాయేలీయులందరూ బహుగా భయపడ్డారు.



9

"మీలో ఒకనిని ఏర్పరచుకొని నాతో పోట్లాడుటకు పంపండి" అని అతడు ఇశ్రాయేలీయులను సవాలు చేశాడు. "అతడు నాతో పోట్లాడి నన్ను చంపగలిగిన యెడల మేమందరము మీకు దాసులగుదుము; నేనతని జయించిన యెడల మీరందరూ మాకు దాసులగుదురు" అని చెప్పుచువచ్చాడు." ఇశ్రాయేలీయులందరూ ఆ ఫిలిష్తీయుని చూచి బహు భీతినొందారు.



10

అప్పుడు దావీదు సౌలుతో– "ఈ ఫిలిష్తీయునిబట్టి ఎవరిమనస్సును క్రుంగనిమిత్తములేదు; మీ దాసుడనైన నేను ఆ ఫిలిష్తీయునితో యుద్ధము చేస్తాను" అని అన్నాడు. అప్పుడు సౌలు తన యుద్ధవస్త్రములను దావీదుకు తొడిగించాడు. కాని దావీదు అవి తనకు వాడుక లేదని చెప్పి తన వడిసెలను మరియు ఏటిలో నుండి అయిదు నున్నటి రాళ్ళను ఏరుకొని తన సంచిలో వేసుకొన్నాడు.



11

ఏ ఆయుధములు లేక తనయొద్దకు వచ్చుచున్న బాలుడైన దావీదును అతడు చూచి తృణీకరించి "నీ మాంసమును ఆకాశ పక్షులకును భూమృగములకును ఇత్తునని" చెప్పాడు. అప్పుడు దావీదు– "జీవముగల దేవుని పేరట" నేను నీమీదికి వచ్చుచున్నాను. ఈ దినమున దేవుడు నిన్ను నా చేతికి అప్పగించును... యుద్ధము యెహోవాదే" అని ఆ ఫిలిష్తీయునికి సమాధానమిచ్చాడు.



12

అప్పుడు దావీదు గొల్యాతు వైపు పరుగెత్తి తన సంచిలో చెయ్యివేసి అందులోనుండి రాయి యొకటి తీసి వడిసెలతో విసరి అతని నుదుట మీద కొట్టగా అతడు నేలమీద బోర్లపడ్డాడు.



13

దావీదు ఆ ఫిలిష్తీయుని ఒరనుండి కత్తిని తీసి అతనిని చంపి వాడి తలను తెగనరికాడు. తమ శూరుడు చనిపోవుట చూచి ఫిలిష్తీయులందరూ ప్రాణభయముతో పారిపోయారు.



14













దావీదు గొఱ్ఱెల కాపరి

ఈ కథను మనము బైబిలులో

**1 సమూయేలు 16-20 అధ్యాయములు**

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విధముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!